నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): టీజీఎస్‌పీడీసీఎల్ వసంతనగర్ సెక్షన్ పరిధిలో ఫీడర్ నిర్వహణ, చెట్ల కొమ్మల తొలగింపు కోసం శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ వాణి ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సీబీసీఐడీ కాలనీ, ఎన్ఆర్ఎస్ఏ కాలనీ, ఎస్ఎస్ కాలనీ, హైదర్‌నగర్ మెయిన్ రోడ్డు, ధర్మారెడ్డి ఫేజ్-2 ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

మైహోం ఫీడర్ పరిధిలో..

అల్లాపూర్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని అల్లాపూర్ ఏఈ రాకేష్ గౌడ్ తెలిపారు. అయ్యప్ప సొసైటీ సబ్ స్టేషన్ 11 కేవీ మైహోం ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి 11 గంటల వరకు అంతరాయం ఉంటుందన్నారు. సీజీఆర్ స్కూల్ నుంచి బిర్యానీ టైమ్స్ రెస్టారెంట్ వరకు విద్యుత్ సరఫర ఉండదన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం



పనులను ప్రారంభించిన అనంతరం డివిజన్ నాయకులతో కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

బాలానగర్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేస్తున్నామని కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం బాలానగర్ విలేజ్‌కు వెళ్లే దారిలో కమాన్ నుంచి ఆంజనేయస్వామి ఆలయం వరకు చేపట్టబోయే బీటీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తయిన బస్తీలలో సీసీ, బీటీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఏఈ గుడిమల్ల ఆశ, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాములు, సీనియర్ నాయకుడు మందడి సుధాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మహ్మద్ ఖాజా, ఎలిజాల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి సహకరిస్తా

- కార్పొరేటర్ నర్సింహ యాదవ్



భవన నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ నర్సింహ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు

ఓల్డుబోయినపల్లి, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): ఓల్డుబోయినపల్లి డివిజన్‌లో ఆలయాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందజేస్తానని కార్పొరేటర్ నర్సింహ యాదవ్ ఆలయ కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు. శుక్రవారం ఉదయం డివిజన్ పరిధిలోని మల్లన్న టెంపుల్ ఎదురుగా నూతన భవన నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కార్పొరేటర్‌ను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు ఇర్ఫాన్, మేకల హరినాధ్, శ్రీశైలం చారి, బుర్రి యాదగిరి పాల్గొన్నారు.

మాగంటి సునీతకు మద్దతుగా ఎన్నికల ప్రచారం..

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గెలుపును ఆకాంక్షిస్తూ శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఎర్రగడ్డ డివిజన్ ఇన్‌చార్జి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఓల్డుబోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ పాల్గొని గడప గడపకు వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

8వ బెటాలియన్‌లో పోలీస్ అమరవీరుల వారోత్సవాలు



ర్యాలీ నిర్వహిస్తున్న 8వ బెటాలియన్ అధికారులు, సిబ్బంది

గచ్చిబౌలి, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా 8వ బెటాలియన్ సిబ్బంది బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కమాండెంట్ రామకృష్ణ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు మరిచిపోలేమన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వారిని స్మరించుకోవడం ప్రతి ఒక్కరూ కర్తవ్యంగా భావించాలన్నారు. వారం రోజుల పాటు అమరవీరుల వారోత్సవాలు నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు నాగభూషణం, రవిచంద్ర, రెహమాన్, బాబురావుతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్య పరిష్కరిస్తా: కార్పొరేటర్



జలమండలి అధికారుతో కలిసి సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రీకాంత్

మియాపూర్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): మియాపూర్ విలేజ్ మెయిన్ రోడ్డు నుంచి ప్రగతి ఎన్‌క్లేవ్ కాలనీ వరకు తలెత్తిన డ్రైనేజీ సమస్యను జలమండలి అధికారులతో కలిసి మియాపూర్ కార్పొరేటర్ శ్రీకాంత్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ.. మియాపూర్ విలేజ్, ప్రగతి ఎన్‌క్లేవ్ కాలనీలో డ్రైనేజీ సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. పొంగుతున్న మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో జలమండలి వర్క్ ఇన్‌స్పెక్టర్ లింగయ్య, సిబ్బంది పాల్గొన్నారు.



బాలాజీనగర్‌లో విద్యుత్ స్తంభాలకు చుట్టిన కేబుల్ వైర్లు

విద్యుత్ స్తంభాలను చుట్టేసిన తీగలు

- పొంచి ఉన్న ప్రమాదం
- ఇళ్ల ముందు వేలాడుతున్నా పట్టించుకోని అధికారులు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న బాలాజీనగర్ వాసులు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): బాలాజీనగర్‌లో కేబుల్ వైర్లు కుప్పలు తెప్పలుగా విద్యుత్ స్తంభాలకు వేలాడుతున్నాయి. రెండు నెలల క్రితం నగరం అంతటా టీజీఎస్‌పీడీసీఎల్ అధికారులు తొలగించినా ఇక్కడ మాత్రం వాటిపైపు కన్నెత్తి కూడా చూడకపోవడం గమనార్హం. విజయదుర్గ టిఫిన్ సెంటర్, వైఎస్ఆర్ విగ్రహం, చింతచెట్టు చౌరస్తా, జీహెచ్ఎంసీ వార్డు కార్యాలయం, ఫ్రీడం ఆయిల్ పార్కు. ఇలా ఎక్కడ చూసినా కేబుల్ వైర్లు ప్రమాదకరంగా వేలాడుతున్నాయి. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద కనీస రక్షణ చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. కొన్నిచోట్ల ఇళ్లలోకి వెళ్లే ప్రవేశ ద్వారాల వద్ద సైతం వేలాడుతున్నాయి.

తెగిపోయిన కేబుల్ వైర్లతో ఆయా మార్గాల్లో రాకపోకలు సాగించే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒక్కో స్తంభానికి ఐదారు బండిళ్లు కట్టి ఉన్నాయి. రెండు స్తంభాల మధ్య పదుల సంఖ్యలో కేబుల్ వైర్లు వేలాడుతున్నాయి. ప్రమాదాలు జరగకముందే విద్యుత్ శాఖ అధికారులు స్పందించి వైర్లను తొలగించాలని బాలాజీనగర్ వాసులు కోరుతున్నారు.

బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- కార్యకర్తలకు ఎమ్మెల్యే మాధవరం పిలుపు
- ఎర్రగడ్డ డివిజన్ బూత్ కమిటీ సభ్యులతో సమావేశం



ఎర్రగడ్డలో బూత్ కమిటీ సభ్యులతో సమావేశమైన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్యకర్తలకు సూచించారు. ఎర్రగడ్డ బూత్ నంబర్ 371 నుంచి 379 వరకు ఉన్న కమిటీ సభ్యులు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డిలతో ఆయన సమావేశమయ్యారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గట్టిగా బుద్ధి చెప్పాలని, ఓటరు లిస్టును ఒకటికి రెండు సార్లు పరిశీలించి అనుమానం ఉంటే వెంటనే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధిని ఇంటింటికి వివరించాలని సూచించారు. కాంగ్రెస్ పాలకులు అన్ని వర్గాలకు చెందిన ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఈ అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ

జోరుగా ప్రచారం..

కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి ఎర్రగడ్డలో బీఆర్ఎస్ శ్రేణులు జోరుగా ప్రచారం చేస్తున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతను గెలిపించాలంటూ మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, కూకట్‌పల్లి కార్పొరేటర్, మూసాపేట మాజీ కార్పొరేటర్, బీఆర్ఎస్ నాయకులు పలు కాలనీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

బీజేపీ, ఎంఐఎం పార్టీలకు చెందిన సుమారు 100 మంది కార్యకర్తలు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ అభ్యర్థి మాగంటి సునీతను గెలిపించుకుంటామని ఆయన పేర్కొన్నారు.



షేక్‌పేట ఓయూ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న రవికుమార్‌యాదవ్



హైమావతినగర్‌లో దీపక్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం చేస్తున్న గరికపాటి రామ్మోహన్‌రావు, నాయకులు

కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు గుణపాఠం చెప్పాలి

- బీజేపీ నేత రవికుమార్‌యాదవ్
- జూబ్లీహిల్స్ పార్టీ అభ్యర్థి దీపక్‌రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం

గచ్చిబౌలి, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ప్రజలను మభ్యపెట్టి జూబ్లీహిల్స్ ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నాయని, ఆ పార్టీలకు ప్రజలు గుణపాఠం చెబుతారని శేరిలింగంపల్లి బీజేపీ ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్ అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా షేక్‌పేట ఓయూ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతం నుంచి పాదయాత్ర చేస్తున్న స్వాములను కలిసి మద్దతు కోరారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రజలకు చేసింది ఏమీ లేదని, మాయమాటలతో మభ్యపెట్టి గెలిచేందుకు ప్రయత్నిస్తాయని ఆరోపించారు. నియోజకవర్గంలో విద్యావంతులు, ఉద్యోగులు ఉన్నారని, వారంతా బీజేపీకి ఓట్లు వేసి దీపక్‌రెడ్డికి గెలిపించాలని కోరారు.

హైమావతినగర్‌లో..

హైదర్‌నగర్ అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం బీజేపీ అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డికి మద్దతుగా ఎర్రగడ్డ డివిజన్ హైమావతినగర్‌లో బీజేపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో జూబ్లీహిల్స్ ఎన్నికల ఇన్‌చార్జి గరికపాటి రామ్మోహన్‌రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.వీరేష్ గౌడ్‌తో కలిసి పార్టీ రాష్ట్ర నాయకులు కె.నరేష్ ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందించి బీజేపీకి ఓట్లు వేసి దీపక్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఎల్ నరేందర్‌రెడ్డి, స్రవంతి, దుర్గాప్రసాద్, కృష్ణంరాజు, గోపాల్‌రావు, నర్సింగ్‌రావుతో పాటు పలువురు పాల్గొన్నారు.

నేడు ఎంటీఏఆర్ టెక్నాలజీ కార్మిక యూనియన్ ఎన్నికలు



బాలానగర్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 25న జరగనున్న ఎంటీఏఆర్ టెక్నాలజీ లిమిటెడ్ కార్మిక యూనియన్ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. మొత్తం 6 యూనిట్లు ఉన్న ఈ సంస్థలో (బాలానగర్ -2, గాంధీనగర్ -3, షాపూర్‌నగర్-1) సుమారు 2,500 మంది కార్మికులు పని చేస్తుండగా 470 మంది పర్మినెంట్ కార్మికులు ఈ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎంటీఏఆర్ యూనిట్-2, యూనిట్-3లలో ఉదయం 9 గంటల నుంచి 3.30 గంటల వరకు కార్మికులు బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నిక పూర్తయిన అనంతరం ఎన్నికల అధికారి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ (డీసీఎల్) శ్యాంసుందర్ జార్జి పర్యవేక్షణలో బాలానగర్ ఎంటీఏఆర్ యూనిట్-1లో ఓట్ల లెక్కింపు చేపట్టి విజేతలను ప్రకటిస్తారు. ఎంటీఏఆర్ అధ్యక్ష పదవి కోసం బీఎంఎస్(త్రిశూలం గుర్తు), బీఆర్‌టీయూ(బాణం గుర్తు), సీఐటీయూ(స్టార్ గుర్తు) యూనియన్లు పోటీ పడుతున్నాయి. బీఎంఎస్ నుంచి అధ్యక్షుడిగా మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు, బీఆర్‌టీయూ నుంచి బీఆర్ఎస్ మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, సీఐటీయూ నుంచి సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్కా రాములు పోటీ చేస్తున్నారు.



జాబ్ మేళాకు హాజరైన వారితో వర్సిటీ వీసీ ప్రొ. ఘంటా చక్రపాణి

విద్యార్థులకు ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యం

- అంబేడ్కర్ వర్సిటీ వీసీ ప్రొ.ఘంటా చక్రపాణి

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): డా. బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో చదివే ప్రతి విద్యార్థికి ఉద్యోగ అవకాశం కల్పించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని వైస్ ఛాన్సలర్ ప్రొ.ఘంటా చక్రపాణి పేర్కొన్నారు. ఇన్ఫింక్స్ హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో శుక్రవారం విశ్వవిద్యాలయ క్యాంపస్‌లో జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో మరిన్ని కంపెనీల సహకారంతో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి నెలా ఒక జాబ్ మేళా నిర్వహించేలా చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. ఈ జాబ్ మేళా ప్రత్యేకంగా 2024, 2025 బ్యాచ్‌లలో ఉత్తీర్ణులైన విద్యార్థుల కోసం నిర్వహించామని విశ్వవిద్యాలయ ప్లేస్మెంట్ ఆఫీసర్ డా.వేణుగోపాల్ రెడ్డి వివరించారు. ఎంపికైన అభ్యర్థులకు సంస్థ అధికారులు ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ ప్రొ.పుష్పా చక్రపాణి, ఈఎంఆర్అండ్ ఆర్సీ డైరెక్టర్ ప్రొ.రవీంద్రనాథ్ సోలమన్, ఇన్ఫింక్స్ హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్ అధికారులు మనోహర్ రామగట్ల, సాయికృష్ణ, నవదీప్ సాయి ఉద్యోగ మేళాలో ఇంటర్వ్యూ బోర్డు సభ్యులుగా వ్యవహరించారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 31, వంకాయ 40, బెండ35, పచ్చి మిర్చి 35, బజ్జి మిర్చి 45, కాకరకాయ 35, బీర31, క్యాబేజీ 25, బీన్స్ 75, క్యారెట్ 60, గోబి పువ్వు 30, దొండ28, చిక్కుడు 65, గోరు చిక్కుడు 50, బీట్‌రూట్ 55, క్యాప్సికం 60, ఆలుగడ్డ 23, కీర 23, దోసకాయ 18, సొరకాయ 25, పొట్లకాయ 23, కంద 35, ఉల్లి పొరక 40, ఉల్లిగడ్డ 20, మామిడి కాయ 15-20, అరటికాయ 10-11, చామగడ్డ 21, ముల్లంగి 6-8, చిలగడ దుంప 40, గుమ్మడికాయ 40, నిమ్మకాయలు 20-24, మునగకాయలు 8-10, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 45, ఎండు మిర్చి 160, అల్లం 100, వెల్లుల్లి 160, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 60, కరివేపాకు 80, పర్వల్ రూ.60, పల్లికాయ 70, లోబా 40, ఆ కాకరకాయ 80. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

తెలంగాణ సంస్కృతిని పిల్లలకు వివరించాలి



సదర్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ సంస్కృతి, పండుగల విశిష్టతను పిల్లలకు వివరించాలి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచించారు. కూకట్‌పల్లి రామాలయం వద్ద గొల్లకుర్మ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయన్ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, గొల్లకుర్మ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మద్యం దుకాణాలకు ముగిసిన దరఖాస్తుల ప్రక్రియ

- 27న లక్కీడ్రా ద్వారా షాపుల కేటాయింపు

బాలానగర్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): మద్యం షాపుల లైసెన్సుల కోసం దరఖాస్తుల స్వీకరణ గడువు గురువారంతో ముగిసిందని బాలానగర్ ఎక్సైజ్ ఇన్‌చార్జి సీఐ యాదయ్య ఒక ప్రకటనలో తెలిపారు. బాలానగర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో మొత్తం 42 మద్యం దుకాణాలు ఉండగా లైసెన్సుల కోసం 2,428 మంది, కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో 47 మద్యం దుకాణాలకు 2,713 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. మేడ్చల్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న 29 మద్యం దుకాణాల కోసం 922 మంది దరఖాస్తు చేసుకున్నట్లు ఆయన వివరించారు. ఈ నెల 27న ఉప్పల్ ఫిర్యాదిగూడలోని ఇందిరానగర్ కాలనీ సాయినగర్‌లో ఉన్న శ్రీ పలానీ కన్వెన్షన్‌లో మేడ్చల్ కలెక్టర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎస్‌కే ఫయాజొద్దీన్, ఎక్సైజ్ ఉన్నతాధికారుల సమక్షంలో లక్కీడ్రా తీసి షాపులను అప్పగించనున్నట్లు ఆయన తెలిపారు. వైన్ షాపులను దక్కించుకున్న అభ్యర్థుల లైసెన్సు డిసెంబరు 1, 2025 నుంచి 30-11-2027 వరకు ఉంటుందని ఆయన వెల్లడించారు.

ఘనంగా గోపాల్‌చౌదరి జన్మదిన వేడుకలు



గోపాల్‌చౌదరికి జన్మదిన శుభాకాంక్షలు చెబుతున్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ తదితరులు

హైదర్‌నగర్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సోషల్ మీడియా వారియర్ పిడికిటి గోపాల్‌చౌదరి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్ గోపాల్‌చౌదరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ.. పార్టీలో కష్టపడే నాయకులకు, కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఫణికుమార్, చలసాని నలినికాంత్, రాజుముదిరాజు, కిట్టు, శ్రవణ్, కల్యాణ్, శ్రీనివాస్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

చెత్త సేకరణ పకడ్బందీగా జరగాలి

- ఉపకమిషనర్ ప్రశాంతి



పారిశుధ్య శాఖ అధికారులతో మాట్లాడుతున్న డీసీ ప్రశాంతి

గచ్చిబౌలి, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్‌లో చెత్త సేకరణను పకడ్బందీగా నిర్వహించాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఉపకమిషనర్ ప్రశాంతి అన్నారు. శుక్రవారం తన చాంబర్‌లో సర్కిల్ పరిధిలోని ఎస్ఎఫ్ఏలు, ఎస్ఆర్‌పీలతో చెత్త సేకరణపై సమీక్ష నిర్వహించారు. చెత్త తరలింపులో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారని వివిధ ప్రాంతాల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని, అలాంటి వారిని సహించేది లేదని హెచ్చరించారు. సర్కిల్ పరిధిలోని ప్రతి కాలనీ, ప్రతి ఇంటికి కార్మికులు వెళ్లే విధంగా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రతి రోజూ ఒక ఆటో ఎన్ని ట్రిప్పులు వేస్తుంది, ఇంటికి వెళ్తుందా లేదా అనే అంశాలను ఎస్ఎఫ్‌లు, ఎస్ఆర్‌పీలు చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. వీరందరిపై ఏఎంహెచ్ఓ పర్యవేక్షిస్తారన్నారు. ఇప్పటి నుంచి చెత్తనిర్మూలన కార్యక్రమం పటిష్టంగా జరిగేలా చూడాలని, ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని సూచించారు. ప్రజలు కూడా ఇంటింటికి వచ్చే ఆటో కార్మికులకు చెత్తను ఇవ్వాలని, రోడ్ల వెంబడి వేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఏఎంహెచ్ఓ శ్రీకాంత్, ప్రాజెక్టు ఆఫీసర్ నాగమల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గ్యార్మీ షరీఫ్ ఉత్సవాలు



ఉత్సవాల్లో పాల్గొన్న రవియాదవ్

గచ్చిబౌలి, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని నెహ్రూనగర్‌లో గ్యార్మీ షరీఫ్ ఉర్సు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రవియాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నెహ్రూనగర్ బస్తీవాసుల ఆధ్వర్యంలో జరిగిన ఉర్సు ఉత్సవాల్లో స్థానికులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రవియాదవ్ మాట్లాడుతూ.. గ్యార్మీ షరీఫ్ ఉత్సవాలను పవిత్రంగా నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మల్లేశ్ ముదిరాజ్, శంకర్, కొండల్, శ్రీనివాసరావు, అనిల్‌గౌడ్, శ్రీశైలంయాదవ్, రజాక్, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ ప్రారంభం



పూజలు చేస్తున్న కార్పొరేటర్ మంజులారఘునాథ్‌రెడ్డి

చందానగర్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): నగరంలో కమ్యూనిటీ హాల్ భవనాలకు ప్రాముఖ్యత ఉంటుందని చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజులారఘునాథ్‌రెడ్డి అన్నారు. చందానగర్ డివిజన్‌లోని వేమనరెడ్డి కాలనీలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనం ప్రారంభోత్సవం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరై భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నగరంలో భూముల ధరలకు రెక్కలు వచ్చాయని, దీంతో స్థలాల కొరత ఉందన్నారు. అపార్ట్‌మెంట్స్ ఉండడంతో శుభకార్యాలు, విందులు, వినోదాలు, చిన్నచిన్న కార్యక్రమాలు చేసుకునేందుకు ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. పేద,మధ్య తరగతి ప్రజలకు కమ్యూనిటీ హాల్ భవనాల్లో శుభకార్యాలు జరుపుకునేందుకు అనుకూలంగా ఉంటుందన్నారు. పండుగలు జరుపుకునేందుకు కమ్యూనిటీ హాల్ ఎంతోగానో ఉపయోగపడుతుందని, ప్రజలు దీన్ని ఉపయోగించుకోవాలని కోరారు. వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ నాగిరెడ్డి, కార్యవర్గ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మియాపూర్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): మదీనగూడ సబ్‌స్టేషన్ మెయిన్‌టెనెన్స్ సందర్భంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జనప్రియ వెస్ట్ సిటీ, కృష్ణసాయి ఎన్‌క్లేవ్ ప్రాంతాల్లో.. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వైడియా కాలనీ, చిరంజీవి నగర్, అమన్‌కాలనీ, టాకీటౌన్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.

ఆదిత్యనగర్ ఫీడర్ పరిధిలో..

హైదర్‌నగర్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): ఆదిత్యనగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. తులసీనగర్, హెచ్‌ఎంటీహిల్స్ కాలనీ, భాగ్యనగర్ ఫేజ్-3, ఆదిత్యనగర్, శుభోదయ కాలనీలో విద్యుత్ ఉండదన్నారు. ఎల్లమ్మబండ విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు మహంకాళి నగర్, శంషిగూడ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు.

పీజేఆర్‌నగర్ ఫీడర్ పరిధిలో..

రాయదుర్గం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): పీజేఆర్‌నగర్ 11కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. మహిళా మండలి, గాయత్రి నెస్ట్, ఆర్‌టీటీసీ, టెలికాంనగర్‌లో విద్యుత్ ఉండదన్నారు.



పూజలు చేస్తున్న కార్పొరేటర్ మంజులారఘునాథ్‌రెడ్డి

కమ్యూనిటీ హాల్ ప్రారంభం

చందానగర్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): నగరంలో కమ్యూనిటీ హాల్ భవనాలకు ప్రముఖ్యత ఉంటుందని చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజులా రఘునాథ్‌రెడ్డి అన్నారు. చందానగర్ డివిజన్‌లోని వేమనరెడ్డి కాలనీలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనం ప్రారంభోత్సవం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరై భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నగరంలో భూముల ధరలకు రెక్కలు వచ్చాయని, దీంతో స్థలాల కొరత ఉందన్నారు. అపార్ట్‌మెంట్స్ ఉండడంతో శుభకార్యాలు, విందులు, వినోదాలు, చిన్నచిన్న కార్యక్రమాలు చేసుకునేందుకు ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. పేద,మధ్య తరగతి ప్రజలకు కమ్యూనిటీ హాల్ భవనాల్లో శుభకార్యాలు జరుపుకునేందుకు అనుకూలంగా ఉంటుందన్నారు. పండుగలు జరుపుకునేందుకు కమ్యూనిటీ హాల్ ఎంతోగానో ఉపయోగపడుతుందని, ప్రజలు దీన్ని ఉపయోగించుకోవాలని కోరారు. వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ నాగిరెడ్డి, కార్యవర్గ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



జలమండలి అధికారుతో కలిసి
సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రీకాంత్

డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తాం

మియాపూర్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): మియాపూర్ విలేజ్ మెయిన్ రోడ్డు నుంచి ప్రగతి ఎన్‌క్లేవ్ కాలనీ వరకు తలెత్తిన డ్రైనేజీ సమస్యను జలమండలి అధికారులతో కలిసి మియాపూర్ కార్పొరేటర్ శ్రీకాంత్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ.. మియాపూర్ విలేజ్, ప్రగతి ఎన్‌క్లేవ్ కాలనీలో డ్రైనేజీ సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. పొంగుతున్న మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో జలమండలి వర్క్ ఇన్‌స్పెక్టర్ లింగయ్య, సిబ్బంది పాల్గొన్నారు.



ఉత్సవాల్లో పాల్గొన్న రవియాదవ్

ఘనంగా గ్యార్మీ షరీఫ్ ఉత్సవాలు

గచ్చిబౌలి, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని నెహ్రూనగర్‌లో గ్యార్మీ షరీఫ్ ఉర్సు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రవియాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నెహ్రూనగర్ బస్తీవాసుల ఆధ్వర్యంలో జరిగిన ఉర్సు ఉత్సవాల్లో స్థానికులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా రవియాదవ్ మాట్లాడుతూ.. గ్యార్మీ షరీఫ్ ఉత్సవాలను పవిత్రంగా నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మల్లేశ్ ముదిరాజ్, శంకర్, కొండల్, శ్రీనివాసరావు, అనిల్‌గౌడ్, శ్రీశైలంయాదవ్, రజాక్, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

రేణుక ఎల్లమ్మ ఆలయంలో పూజలు

చందానగర్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): హఫీజ్‌పేట్ డివిజన్ హుడాకాలనీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి పంచామృతాభిషేకాలు, అర్చనలు, కుంకమార్చన, హోమం చేశారు. అనంతరం మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మనోహర్‌గౌడ్ దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 31, వంకాయ 40, బెండ35, పచ్చి మిర్చి 35, బజ్జి మిర్చి 45, కాకరకాయ 35, బీర31, క్యాబేజీ 25, బీన్స్ 75, క్యారెట్ 60, గోబి పువ్వు 30, దొండ28, చిక్కుడు 65, గోరు చిక్కుడు 50, బీట్‌రూట్ 55, క్యాప్సికం 60, ఆలుగడ్డ 23, కీర 23, దోసకాయ 18, సొరకాయ 25, పొట్లకాయ 23, కంద 35, ఉల్లిపొరక 40, ఉల్లిగడ్డ 20, మామిడి కాయ 15-20, అరటికాయ 10-11, చామగడ్డ 21, ముల్లంగి 6-8, చిలగడ దుంప 40, గుమ్మడికాయ 40, నిమ్మకాయలు 20-24, మునగ కాయలు 8-10, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 45, ఎండు మిర్చి 160, అల్లం 100, వెల్లుల్లి 160, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 60, కరివేపాకు 80, పర్వల్ రూ.60, పల్లికాయ 70, లోబా 40, ఆ కాకరకాయ 80. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.



షేక్‌పేట ఓయూ కాలనీలో
ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న రవికుమార్‌యాదవ్



హైమావతినగర్‌లో దీపక్‌రెడ్డికి మద్దతుగా
ప్రచారం చేస్తున్న గరికపాటి రామ్మోహన్‌రావు, నాయకులు

కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లకు గుణపాఠం చెప్పాలి

- బీజేపీ నేత రవికుమార్‌యాదవ్
- జూబ్లీహిల్స్ పార్టీ అభ్యర్థి దీపక్‌రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం

గచ్చిబౌలి, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలు ప్రజలను మభ్యపెట్టి జూబ్లీహిల్స్ ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నాయని, ఆ పార్టీలకు ప్రజలు గుణపాఠం చెబుతారని శేరిలింగంపల్లి బీజేపీ ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్ అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా షేక్‌పేట ఓయూ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతం నుంచి పాదయాత్ర చేస్తున్న స్వాములను కలిసి మద్దతు కోరారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ ప్రజలకు చేసింది ఏమీ లేదని, మాయమాటలతో మభ్యపెట్టి గెలిచేందుకు ప్రయత్నిస్తాయని ఆరోపించారు. నియోజకవర్గంలో విద్యావంతులు, ఉద్యోగులు ఉన్నారని, వారంతా బీజేపీకి ఓట్లు వేసి దీపక్‌రెడ్డికి గెలిపించాలని కోరారు.

హైమావతినగర్‌లో..

హైదర్‌నగర్ అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం బీజేపీ అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డికి మద్దతుగా ఎర్రగడ్డ డివిజన్ హైమావతినగర్‌లో బీజేపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో జూబ్లీహిల్స్ ఎన్నికల ఇన్‌చార్జి గరికపాటి రామ్మోహన్‌రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.వీరేష్‌గౌడ్‌తో కలిసి పార్టీ రాష్ట్ర నాయకులు కె.నరేష్ ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందించి బీజేపీకి ఓట్లు వేసి దీపక్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్ నరేందర్‌రెడ్డి, స్రవంతి, దుర్గాప్రసాద్, కృష్ణంరాజు, గోపాల్ రావు, నర్సింగ్‌రావుతో పాటు పలువురు పాల్గొన్నారు.

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో ఓపెన్ హౌస్

- పోలీస్ విధులపై విద్యార్థులకు అవగాహన

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో శుక్రవారం ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సైబరాబాద్ పోలీస్ గ్రౌండ్‌లో వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులకు పోలీసింగ్, ప్రజల భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీసీపీ సృజన కరణం మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు సామాజిక సమస్యలపై అవగాహన పెంచుకోవాలన్నారు. శాంతిభద్రతలను కాపాడడంలో పోలీసుల పాత్ర ఏంటో తెలుసుకోవాలని, ముఖ్యంగా విద్యార్థులు పోలీస్ స్టేషన్‌లో జరిగే కార్యకలాపాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. సన్‌షైన్ గ్లోబల్ స్కూల్, ఇండియన్ పీపుల్ స్కూల్, శ్రీ గౌతం హైస్కూల్స్ నుంచి సుమారు 550 మంది విద్యార్థులు ఓపెన్ హౌస్ కార్యక్రమానికి వచ్చారని డీసీపీ తెలిపారు.



ఓపెన్ హౌస్‌లో పాల్గొన్న వివిధ పాఠశాలల విద్యార్థులు

8వ బెటాలియన్‌లో..

గచ్చిబౌలి, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా 8వ బెటాలియన్ సిబ్బంది బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కమాండెంట్ రామకృష్ణ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు మరిచిపోలేమన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వారిని స్మరించుకోవడం ప్రతి ఒక్కరూ కర్తవ్యంగా భావించాలన్నారు. వారం రోజుల పాటు అమరవీరుల వారోత్సవాలు నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు నాగభూషణం, రవిచంద్ర, రెహమాన్, బాబురావుతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న 8వ బెటాలియన్ అధికారులు, సిబ్బంది

విద్యార్థులకు ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యం

- అంబేడ్కర్ వర్సిటీ వీసీ ప్రొ.ఘంటా చక్రపాణి
- వర్సిటీలో జాబ్ మేళా నిర్వహణ

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): డా. బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో చదివే ప్రతి విద్యార్థికి ఉద్యోగ అవకాశం కల్పించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని వైస్ ఛాన్సలర్ ప్రొ.ఘంటా చక్రపాణి పేర్కొన్నారు. ఇన్ఫింక్స్ హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో శుక్రవారం విశ్వవిద్యాలయ క్యాంపస్‌లో జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో మరిన్ని కంపెనీల సహకారంతో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి నెలా ఒక జాబ్ మేళా నిర్వహించేలా చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. ఈ జాబ్ మేళా ప్రత్యేకంగా 2024, 2025 బ్యాచ్‌లలో ఉత్తీర్ణులైన విద్యార్థుల కోసం నిర్వహించామని విశ్వవిద్యాలయ ప్లేస్మెంట్ ఆఫీసర్ డా.వేణుగోపాల్ రెడ్డి వివరించారు. ఎంపికైన అభ్యర్థులకు సంస్థ అధికారులు ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. అకడమిక్ డైరెక్టర్ ప్రొ.పుష్పా చక్రపాణి, ఈఎంఆర్అండ్ ఆర్సీ డైరెక్టర్ ప్రొ.రవీంద్రనాథ్ సోలమన్, ఇన్ఫింక్స్ సంస్థ అధికారులు మనోహర్ రామగట్ల, సాయికృష్ణ, నవదీప్ ఉద్యోగ మేళాలో ఇంటర్వ్యూ బోర్డు సభ్యులుగా వ్యవహరించారు.



జాబ్ మేళాకు హాజరైన వారితో వర్సిటీ వీసీ ప్రొ. ఘంటా చక్రపాణి

బీఆర్‌ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- కార్యకర్తలకు ఎమ్మెల్యే మాధవరం పిలుపు
- ఎర్రగడ్డ డివిజన్ బూత్ కమిటీ సభ్యులతో సమావేశం

కూకట్‌పల్లి, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్యకర్తలకు సూచించారు. ఎర్రగడ్డ బూత్ నంబర్ 371 నుంచి 379 వరకు ఉన్న కమిటీ సభ్యులు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డిలతో ఆయన సమావేశమయ్యారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గట్టిగా బుద్ధి చెప్పాలని, ఓటరు లిస్టును ఒకటికి రెండు సార్లు పరిశీలించి అనుమానం ఉంటే వెంటనే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధిని ఇంటింటికి వివరించాలని సూచించారు. కాంగ్రెస్ పాలకులు అన్ని వర్గాలకు చెందిన ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఈ అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ

జోరుగా ప్రచారం..

కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి ఎర్రగడ్డలో బీఆర్‌ఎస్ శ్రేణులు జోరుగా ప్రచారం చేస్తున్నారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి మాగంటి సునీతను గెలిపించాలంటూ మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, కూకట్‌పల్లి కార్పొరేటర్, మూసాపేట మాజీ కార్పొరేటర్, బీఆర్‌ఎస్ నాయకులు పలు కాలనీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.



ఎర్రగడ్డలో బూత్ కమిటీ సభ్యులతో
సమావేశమైన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

బీఆర్‌ఎస్‌లోకి చేరికలు..

బీజేపీ, ఎంఐఎం పార్టీలకు చెందిన సుమారు 100 మంది కార్యకర్తలు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ అభ్యర్థి మాగంటి సునీతను గెలిపించుకుంటామని ఆయన పేర్కొన్నారు.

నేడు ఎంటీఏఆర్ టెక్నాలజీ కార్మిక యూనియన్ ఎన్నికలు



బాలానగర్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 25న జరగనున్న ఎంటీఏఆర్ టెక్నాలజీ లిమిటెడ్ కార్మిక యూనియన్ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. మొత్తం 6 యూనిట్లు ఉన్న ఈ సంస్థలో (బాలానగర్ -2, గాంధీనగర్ -3, షాపూర్‌నగర్-1) సుమారు 2,500 మంది కార్మికులు పని చేస్తుండగా 470 మంది పర్మినెంట్ కార్మికులు ఈ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎంటీఏఆర్ యూనిట్-2, యూనిట్-3లలో ఉదయం 9 గంటల నుంచి 3.30 గంటల వరకు కార్మికులు బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నిక పూర్తయిన అనంతరం ఎన్నికల అధికారి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ (డీసీఎల్) శ్యాంసుందర్ జార్జి పర్యవేక్షణలలో బాలానగర్ ఎంటీఏఆర్ యూనిట్-1లో ఓట్ల లెక్కింపు చేపట్టి విజేతలను ప్రకటిస్తారు. ఎంటీఏఆర్ అధ్యక్ష పదవి కోసం బీఎంఎస్(త్రిశూలం గుర్తు), బీఆర్‌టీయూ(బాణం గుర్తు), సీఐటీయూ(స్టార్ గుర్తు) యూనియన్లు పోటీ పడుతున్నాయి. బీఎంఎస్ నుంచి అధ్యక్షుడిగా మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్‌రావు, బీఆర్‌టీయూ నుంచి బీఆర్‌ఎస్ మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, సీఐటీయూ నుంచి సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్కా రాములు పోటీ చేస్తున్నారు.

చెత్త సేకరణ పకడ్బందీగా జరగాలి

- ఉపకమిషనర్ ప్రశాంతి



పారిశుధ్య శాఖ అధికారులతో మాట్లాడుతున్న డీసీ ప్రశాంతి

గచ్చిబౌలి, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్‌లో చెత్త సేకరణను పకడ్బందీగా నిర్వహించాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఉపకమిషనర్ ప్రశాంతి అన్నారు. శుక్రవారం తన చాంబర్‌లో సర్కిల్ పరిధిలోని ఎస్‌ఎఫ్‌ఏలు, ఎస్‌ఆర్‌పీలతో చెత్త సేకరణపై సమీక్ష నిర్వహించారు. చెత్త తరలింపులో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారని వివిధ ప్రాంతాల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని, అలాంటి వారిని సహించేది లేదని హెచ్చరించారు. సర్కిల్ పరిధిలోని ప్రతి కాలనీ, ప్రతి ఇంటికి కార్మికులు వెళ్లే విధంగా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రతి రోజూ ఒక ఆటో ఎన్ని ట్రిప్పులు వేస్తుంది, ఇంటికి వెళ్తుందా లేదా అనే అంశాలను ఎస్‌ఎఫ్‌లు, ఎస్‌ఆర్‌పీలు చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. వీరందరిపై ఏఎంహెచ్‌ఓ పర్యవేక్షిస్తారన్నారు. ఇప్పటి నుంచి చెత్తనిర్మూలన కార్యక్రమం పటిష్ఠంగా జరిగేలా చూడాలని, ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని సూచించారు. ప్రజలు కూడా ఇంటింటికి వచ్చే ఆటో కార్మికులకు చెత్తను ఇవ్వాలని, రోడ్ల వెంబడి వేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఏఎంహెచ్‌ఓ శ్రీకాంత్, ప్రాజెక్టు ఆఫీసర్ నాగమల్లేశ్వరి పాల్గొన్నారు.



పనులను ప్రారంభించిన అనంతరం
డివిజన్ నాయకులతో కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

రోడ్డు పనులు ప్రారంభం

బాలానగర్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేస్తున్నామని కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం బాలానగర్ విలేజ్‌కు వెళ్లే దారిలో కమాన్ నుంచి ఆంజనేయస్వామి ఆలయం వరకు చేపట్టబోయే బీటీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తయిన బస్తీలలో సీసీ, బీటీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఏఈ గుడిమల్ల ఆశ, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాములు, సీనియర్ నాయకుడు మందడి సుధాకర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు మహ్మద్ ఖాజా, ఎలిజాల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



భవన నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న
కార్పొరేటర్ నర్సింహ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు

ఆలయాల అభివృద్ధికి సహకరిస్తా

- కార్పొరేటర్ నర్సింహ యాదవ్

ఓల్డుబోయినపల్లి, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): ఓల్డుబోయినపల్లి డివిజన్‌లో ఆలయాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందజేస్తానని కార్పొరేటర్ నర్సింహ యాదవ్ ఆలయ కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు. శుక్రవారం ఉదయం డివిజన్ పరిధిలోని మల్లన్న టెంపుల్ ఎదురుగా నూతన భవన నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కార్పొరేటర్‌ను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు ఇర్ఫాన్, మేకల హరినాద్, శ్రీశైలం చారి, బుర్రి యాదగిరి పాల్గొన్నారు.

మాగంటి సునీతకు మద్దతుగా ఎన్నికల ప్రచారం..

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గెలుపును ఆకాంక్షిస్తూ శుక్రవారం బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఎర్రగడ్డ డివిజన్ ఇన్‌చార్జి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఓల్డుబోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ పాల్గొని గడప గడపకు వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.



సదర్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

తెలంగాణ సంస్కృతిని పిల్లలకు వివరించాలి

కూకట్‌పల్లి, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ సంస్కృతి, పండుగల విశిష్టతను పిల్లలకు వివరించాలి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచించారు. కూకట్‌పల్లి రామాలయం వద్ద గొల్లకుర్మ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయన్ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, గొల్లకుర్మ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మద్యం దుకాణాలకు ముగిసిన దరఖాస్తుల ప్రక్రియ

- 27న లక్కీడ్రా ద్వారా షాపుల కేటాయింపు

బాలానగర్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): మద్యం షాపుల లైసెన్సుల కోసం దరఖాస్తుల స్వీకరణ గడువు గురువారంతో ముగిసిందని బాలానగర్ ఎక్సైజ్ ఇన్‌చార్జి సీఐ యాదయ్య ఒక ప్రకటనలో తెలిపారు. బాలానగర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో మొత్తం 42 మద్యం దుకాణాలు ఉండగా లైసెన్సుల కోసం 2,428 మంది, కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో 47 మద్యం దుకాణాలకు 2,713 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. మేడ్చల్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న 29 మద్యం దుకాణాల కోసం 922 మంది దరఖాస్తు చేసుకున్నట్లు ఆయన వివరించారు. ఈ నెల 27న ఉప్పల్ ఫీర్జాదిగూడ లోని ఇందిరానగర్ కాలనీ సాయినగర్‌లో ఉన్న శ్రీ పలానీ కన్వెన్షన్‌లో మేడ్చల్ కలెక్టర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎస్‌కే ఫయాజొద్దీన్, ఎక్సైజ్ ఉన్నతాధికారుల సమక్షంలో లక్కీడ్రా తీసి షాపులను అప్పగించనున్నట్లు ఆయన తెలిపారు. వైన్ షాపులను దక్కించుకున్న అభ్యర్థుల లెసెన్సు డిసెంబరు 1, 2025 నుంచి 30-11-2027 వరకు ఉంటుందని ఆయన వెల్లడించారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

నిజాంపేట అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి) : నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్‌లోని 11కేవీ ఫీడర్ పరిధిలో అత్యవసర మరమ్మతుల కారణంగా శనివారం పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తామని ఏఈ డి. రాజు ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కేటీఆర్ కాలనీ, మయూరి నగర్, బృందావన్ హిల్స్, ప్రశాంతిహిల్స్, మధురానగర్ ఫేజ్-1,2, బృందావన్ కాలనీలలో విద్యుత్ ఉండదన్నారు. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రశాంతిహిల్స్ సబ్ స్టేషన్ పరిధిలోని ప్రశాంత్ హిల్స్, మధురానగర్ (ఎన్టీఆర్ కాలనీలోని భాగం), శ్రీనివాస కాలనీ, తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని, ఈ విషయంలో తమ సిబ్బందికి వినియోగదారులు సహకరించాలని కోరారు.



యాదవ కులస్తులనుద్దేశించి మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

ఉత్సవాల విశిష్టతను యువతకు తెలియజేయాలి

● మాజీ ఎమ్మెల్యే శ్రీశైలంగౌడ్

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): మనం జరుపుకునే ప్రతీ ఉత్సవం విశిష్టతను నేటి యువతకు తెలియజేయాల్సిన అవసరం మనపై ఉందని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. రంగారెడ్డినగర్ డివిజన్‌లోని కురుమ యాదవ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన సదరు సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై తిలకించారు. అందంగా అలంకరించిన దున్నపోతులను యాదవులు ఊరేగింపుగా చౌరస్తాకు తీసుకొచ్చి వాటితో చేయించిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ దున్న పోతులకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తన బాల్యం, తన జీవన విధానం అన్ని కులాలతో ముడిపడి ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. యాదవ సోదరులు దున్న రాజులను పూజించి, పాడి , పశు సంపదను సంరక్షించుకొని, ప్రతీ ఏడాది సదరు సమ్మేళనం నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జగద్గిరిగుట్ట కార్పొరేటర్ జగన్, యాదవ సంఘం సభ్యులు లింగం యాదవ్, బాలరాజు యాదవ్, ఎన్.శ్రీనివాస్ యాదవ్, నవీన్ కుర్మా, శ్రీకాంత్‌యాదవ్, సాయి అశోక్‌కిరణ్‌యాదవ్ పాల్గొన్నారు.



దినేష్‌కు రెండు నెలల జీతాన్ని అందజేస్తున్న రవి

'శ్రమ దోపిడీకి పాల్పడితే సహించం'

షాపూర్‌నగర్, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): కార్మికుల సంక్షేమమే తమ ధ్యేయమని బీఆర్‌టీయూ రాష్ట్ర కార్మిక నాయకుడు రవి అన్నారు. షాపూర్‌నగర్‌లోని తన కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో టీ స్టాల్ మాస్టర్‌కు రావాల్సిన రెండు నెలల జీతాన్ని ఆయన అందజేశారు. అనంతరం రవి మాట్లాడుతూ, మణికొండ మల్కాపురి కాలనీలో ఉన్న షేక్స్ హట్ టీ స్టాల్‌లో మాస్టర్‌గా దినేష్ సంవత్సర కాలంగా పనిచేస్తున్నాడు. టీస్టాల్ ఓనర్ నాయుడు రెండు నెలల వేతనం ఇవ్వాల్సి ఉండగా, ఇవ్వకపోగా డ్యూటీ నుంచి తీసివేశాడని తెలిపారు. ఓనర్ నాయుడును తనకు జీతం చెల్లించాలని కార్మికుడు ఎన్నిసార్లు అడిగినా ఓనర్ నిర్లక్ష్యం చేస్తున్నాడు. ఇతర కార్మికుల ద్వారా ఈ విషయం తెలుసుకొన్న దినేష్ తనను సంప్రదించగా టీస్టాల్ ఓనర్‌తో మాట్లాడి కార్మికుడికి రావాల్సిన ఫిబ్రవరి, మార్చి నెల జీతం మొత్తం రూ. 30 వేలు ఇప్పించానని రవి తెలిపారు. యజమానులు కార్మికుల శ్రమదోపిడీకి పాల్పడితే సహించేది లేదని ఈ సందర్భంగా రవి స్పష్టం చేశారు.



ఇందిరమ్మ క్యాంటీన్‌ను సందర్శించిన కార్మిక నేతలు

అడ్డా కూలీలకు ఆసరా ఇందిరమ్మ క్యాంటీన్లు

● ఐఎన్‌టీయూసీ నేత గూడ ఐలయ్య

షాపూర్‌నగర్, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కూలీల అడ్డాలు కనిపించకుండా చేయగా, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ క్యాంటీన్ల ద్వారా అడ్డా కూలీల కడుపు నింపుతున్నారని ఐఎన్‌టీయూసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఓబీసీ జాతీయ అధ్యక్షుడు గూడ ఐలయ్య, దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ భూదాల అమర్‌బాబు కొనియాడారు. ఈ విషయంలో రేవంత్‌రెడ్డికి కూలీలందరూ రుణపడి ఉంటారన్నారు. అడ్డాకూలీల కోసం షాపూర్‌నగర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇందిరమ్మ క్యాంటీన్‌ను వారు శుక్రవారం సందర్శించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భవన నిర్మాణ కార్మికుల అడ్డాలను రోడ్డు వైండింగ్స్ పేరుతో తొలగించారని, దీంతో వేలాది మంది వలస, దినసరి అడ్డాకూలీలు ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ రోడ్లపై నిలబడి కూలీ పని కోసం ఎదురు చూసేవారన్నారు. కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడ్డా కూలీల కోసం ఇందిరమ్మ క్యాంటీన్లు ఏర్పాటు చేసి వారి కడుపు నిండా అన్నం పెడుతున్నారని అన్నారు. అడ్డా కూలీలకు విశ్రాంతి షెడ్లు ఏర్పాటు చేయాలని మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ నాయకత్వంలో కార్మిక సంఘాల ప్రతినిధులు సీఎంకు విజ్ఞప్తి చేశారని తెలిపారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ నాయకులు జనార్ధన్, ప్రేమ్ కుమార్, సిద్ధయ్య, కార్మికులు రాములు, భాషా తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎంటీఏఆర్ టెక్నాలజీ కార్మిక యూనియన్ ఎన్నికలు

బాలానగర్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 25న జరగనున్న ఎంటీఏఆర్ టెక్నాలజీ లిమిటెడ్ కార్మిక యూనియన్ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. మొత్తం 6 యూనిట్లు ఉన్న ఈ సంస్థలో (బాలానగర్ -2, గాంధీనగర్ -3, షాపూర్‌నగర్-1) సుమారు 2,500 మంది కార్మికులు పని చేస్తుండగా 470 మంది పర్మినెంట్ కార్మికులు ఈ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎంటీఏఆర్ యూనిట్-2, యూనిట్-3లలో ఉదయం 9 గంటల నుంచి 3.30 గంటల వరకు కార్మికులు బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నిక పూర్తయిన అనంతరం ఎన్నికల అధికారి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ (డీసీఎల్) శ్యాంసుందర్ జార్జి పర్యవేక్షణలలో బాలానగర్ ఎంటీఏఆర్ యూనిట్-1లో ఓట్ల లెక్కింపు చేపట్టి విజేతలను ప్రకటిస్తారు. ఎంటీఏఆర్ అధ్యక్ష పదవి కోసం బీఎంఎస్(త్రిశూలం గుర్తు), బీఆర్‌టీయూ(బాణం గుర్తు), సీఐటీయూ(స్టార్ గుర్తు) యూనియన్లు పోటీ పడుతున్నాయి. బీఎంఎస్ నుంచి అధ్యక్షుడిగా మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్‌రావు, బీఆర్‌టీయూ నుంచి బీఆర్ఎస్ మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, సీఐటీయూ నుంచి సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్కా రాములు పోటీ చేస్తున్నారు.

సమయానికి బస్సులు రాక అగచాట్లు

● బస్టాప్‌లో బెంచీలు లేక నిలబడి, నేలపై కూర్చుని నిరీక్షణ

● విసుగు చెంది ఆటోలను ఆశ్రయిస్తున్న ఉద్యోగులు, విద్యార్థులు



బస్సుల కోసం రోడ్డుపై ఎండలో నిరీక్షిస్తున్న ప్రయాణికులు,





బస్టాప్‌లో బెంచీలు లేక నేలపై కూర్చొన్న ప్రయాణికులు, ఆటోలో ప్రమాదకరంగా ప్రయాణిస్తున్న విద్యార్థినులు

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): బస్సు చార్జీలను పెంచడంలో ముందుంటున్న ఆర్టీసీ యాజమాన్యం ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించడంలో విఫలమవుతోందని ప్రజలు మండిపడుతున్నారు. సమయానికి బస్సులు రావడం లేదని, బస్టాప్‌ల్లో కూర్చోవడానికి బెంచీలు లేకపోవడంతో రోడ్డుపై ఎండలో నిలబడే బస్సుల కోసం ఎదురు చూడాల్సి వస్తోందని ప్రయాణికులు వాపోతున్నారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని సుచిత్ర నుంచి కుత్బుల్లాపూర్‌కు వెళ్లే ప్రయాణికులు సుచిత్ర చౌరస్తాలో కూర్చోవడానికి బెంచీలు లేక నేలపైనే కూర్చోవాల్సిన పరిస్థితి నెలకొంది. సుచిత్రా నుంచి కొంపల్లికి వెళ్లే రహదారిలో చాలా వరకు తాత్కాలిక బస్సు షెల్టర్లే ఉన్నాయి.

సుచిత్ర చౌరస్తాలోని బస్టాప్ వద్ద ఉదయం 8 నుంచి 10 గంటల వరకు షాపూర్‌నగర్ నుంచి ఈసీఐఎల్‌కు వెళ్లే బస్సుల కోసం విద్యార్థులు, ఉద్యోగులు నిరీక్షించాల్సి వస్తోంది. ఒకవేళ బస్సు వచ్చినా ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండటంతో కాలు పెట్టలేని పరిస్థితి ఉంటోంది. సమయానికి బస్సులు రాకపోవడంతో చార్జీ ఎక్కువైనప్పటికీ బస్టాప్‌ల్లో ఉన్న ఆటోల్లోనే ప్రయాణం చేయాల్సి వస్తోందని విద్యార్థులు, ఉద్యోగస్తులు అంటున్నారు. అధికారులు ప్రయాణికుల అవసరమైన సౌకర్యాలపై దృష్టి పెట్టకుండానే ఇష్టానుసారంగా బస్సు చార్జీలను పెంచుతున్నారని అధికారుల తీరుపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

సూరారం, షాపూర్‌నగర్, జీడిమెట్ల పోలీస్ స్టేషన్, ఐడీపీఎల్ తదితర ప్రాంతాల్లో బెంచీలు లేక బస్సుల కోసం నిలబడాల్సి వస్తోందని పలువురు ప్రయాణికులు అంటున్నారు. ఇప్పటికైనా అధికారు లు స్పందించి బస్టాప్‌ల్లో కూర్చోవడానికి బెంచీలు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

ఆగిన ఫ్లైఓవర్ పనులు.. అవస్థల్లో ప్రజలు

● బోయినపల్లి, సుచిత్ర సర్కిల్‌లో ఆగిన ఫ్లైఓవర్ పనులు

● ట్రాఫిక్ చక్రబంధనంలో ప్రయాణికులు

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి) : బోయినపల్లి, సుచిత్ర సర్కిల్‌లో ఫ్లైఓవర్ పనులు నిలిచిపోయి ఐదు నెలలు అవుతోంది. దీంతో ఎన్‌హెచ్-44పై ప్రయాణించే వాహనదారులు నరక యాతన అనుభవిస్తున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ఈ రోడ్డు మీదుగా ప్రయాణం చేయాలంటే గంటలు తరబడి ట్రాఫిక్‌లో ఇరుక్కోవాల్సి వస్తోందని, వెంకటేశ్వర గార్డెన్ నుంచి ఎన్‌సీఎల్ నార్త్ వరకు వాహనాలు వెళ్లాలంటే ఇబ్బందిగా ఉందని, ఈ ప్రాంతంలో ఎక్కువగా ట్రాఫిక్ జామ్ అవుతోందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫ్లైఓవర్ పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ 2022లో పనులను ప్రారంభించారు. 2025 నాటికి ఈ పనులు పూర్తికావాల్సి ఉన్నా.. ఇప్పటి వరకు కాలేదు. చేసిన పనికి ప్రభుత్వం నుంచి బిల్లులు రాకపోవడంతోనే కాంట్రాక్టర్ పనులను నిలిపి వేశాడని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఫ్లైఓవర్ పనులు పూర్తి కాకపోవడంతో నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఈ పనులను తొందరగా పూర్తి చేయాలని స్థానికులతో పాటు వాహనదారులు కోరుతున్నారు.



ట్రాఫిక్ జామ్‌తో నెమ్మదిగా వెళ్తున్న వాహనాలు

వీఎన్ఆర్ వీజేఐఈటీలో 'ట్రెస్-2025' సదస్సు ప్రారంభం

నిజాంపేట, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి) : బాచుపల్లిలోని వీఎన్ఆర్ వీజేఐటీ ఇంజినీరింగ్ కళాశాల, సెంట్రల్ రోడ్డు రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (సీఎస్ఐఆర్) సంయుక్త ఆధ్వర్యంలో కళాశాల ఆవరణ లో శుక్రవారం 'ట్రాన్స్‌పోర్టేషన్ రీసెర్చ్ ఎఫైర్స్ ఫర్ ఎకలాజికల్ సస్టెయిన్‌బిలిటీ ట్రెస్-2025' అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు ప్రారంభ మైంది. స్థిరమైన రవాణా పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో పరిశోధకులు, ఆవిష్కర్తలు, కీలక భాగస్వాములను ఒకే వేదికపైకి ఈ సదస్సు చేర్చింది. కార్యక్రమానికి ప్రధాన అతిథిగా విచ్చేసిన డీవీఎస్ రాజు మాట్లాడుతూ, ట్రెస్-2025 సదస్సు అద్భుతమైన పరిశోధన, సంస్థల మధ్య సహకారం ద్వారా పర్యావరణానికి అనుకూలమైన సురక్షితమైన సమర్థమవంతమైన నగరాలను నిర్మించే దిశగా ఎలా ముందుకు సాగవచ్చో చూపిస్తుందన్నారు. సరైన సాంకేతికత ఆవిష్కరణలతో రైల్వే రవాణాలో వివిధ రకాల కాలుష్యాలను తగ్గించవచ్చన్నారు. హైదరాబాద్ మెట్రో రైల్, స్థిరమైన రవాణా వ్యవస్థన బలోపేతం చేసే దిశగా నిరంతరం కృషి చేస్తుందన్నారు. సదస్సులో సీఎస్ఐఆర్ సీఆర్ఆర్ఐ చీఫ్ సైంటిస్ట్ డా.ఎస్.వెల్ మురుగన్, ఐఎల్‌టీ సీఎస్ఐఆర్, సీఆర్ఆర్ఐ చీఫ్ సైంటిస్ట్, హెడ్ డా.కవిత రవీందర్ , వీఎన్ఆర్ వీజేఐఈటీ సివిల్ ఇంజినీరింగ్ విభాగం ప్రొఫెసర్ డా.ఎ.రమేష్ మాట్లాడారు. సీఎస్ఐఆర్ సీఆర్ఆర్ఐ చీఫ్ సైంటిస్ట్ డా.రవిశేఖర్, ప్రిన్సిపల్ సీడా నాయుడు, డైరెక్టర్ డా.బి.చెన్నకేశవరావు, అసిస్టెంట్ ప్రొ.డా. నాగతేజ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ప్రొ.కె.సీతా రామాంజనేయులు, వీఎన్ఆర్ అధ్యక్షుడు డి.సురేష్‌బాబు, విశ్రాంత ఐపీఎస్ అధికారి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో పాల్గొన్న అతిథులు

ఆసియా యూత్ గేమ్స్‌కు యువ స్విమ్మర్ సుహాస్ ప్రీతమ్ ఎంపిక

నిజాంపేట, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : బాచుపల్లిలోని హరితవనం కాలనీకి చెందిన యువ స్విమ్మర్ సుహాస్ ప్రీతమ్ బహ్రెయిన్‌లో అక్టోబరు 27వ తేదీ నుంచి 30వ తేదీ వరకు జరిగే 3వ ఆసియా యూత్ గేమ్స్ -2025 అండర్ 18లో భారత దేశానికి ప్రాతినిధ్యం వహించేందుకు ఎంపికయ్యాడు. జియాన్ మిషన్ ఫౌండేషన్ అధ్యక్షుడు శశికిరణ్ పులుకూరి, క్రిస్టియన్ కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ సీసీడబ్ల్యూఏ అధ్యక్షుడు జాషువా పుచ్చకాయల ఒక ప్రకటనలో ఈవిషయం వెల్లడించారు. స్విమ్మింగ్‌లో బ్యాక్ స్ట్రోక్ ఈవెంట్‌లో సుహాస్ ప్రీతమ్ ఇప్పటికే అనేక జాతీయ రికార్డులను, పతకాలను సాధించారు. 2022లో భువనేశ్వర్‌లో జరిగిన 48వ జూనియర్ నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో 100 మీటర్ల బ్యాక్ స్ట్రోక్‌లో కొత్త రికార్డు సృష్టించాడు. 2024 ఆగస్టులో భువనేశ్వర్‌లో జరిగిన 50వ జూనియర్ నేషనల్ ఆక్వాటిక్ ఛాంపియన్‌షిప్‌లో సుహాస్ బ్యాక్ స్ట్రోక్ విభాగంలో ఐదు పతకాలు గెలుచుకున్నాడు. అదే విధంగా 100 మీటర్ల బ్యాక్ స్ట్రోక్‌లో రజతం, 50 మీటర్ల బ్యాక్ స్ట్రోక్‌లో మరో రజతం, 200 మీటర్ల బ్యాక్ స్ట్రోక్‌లో కాంస్యం, 200 మీటర్ల వ్యక్తిగత విభాగంలో రజతం, 400 మీటర్ల విభాగంలో మరో రజతం సాధించినట్లు శశికిరణ్ పులుకూరి, జాషువా తెలిపారు.



సాధించిన పతకాలతో సుహాస్ ప్రీతమ్

రోడ్లపై చెత్త డంపింగ్‌కు అడ్డుకట్ట పడేనా?

● ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరించడంలో ఆటో నిర్వాహకుల నిర్లక్ష్యం

● దుర్వాసన, రోగాలతో జనం అవస్థలు

● పట్టించుకోని అధికారులు



గణేష్‌నగర్ నుంచి ద్వారకానగర్ వెళ్లే బ్రిడ్జిపై చెత్త



పద్మానగర్ రింగు రోడ్డు నుంచి సుచిత్ర వెళ్లే రోడ్డులో పేరుకుపోయిన చెత్త

కుత్బుల్లాపూర్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో పారిశుధ్య వ్యవస్థ అధ్వానంగా తయారైంది. కాలనీలు, బస్తీల్లో ఏ వీధిలో చూసినా చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. ఎక్కడ చూసినా చెత్త కుప్పలు, డ్రైనేజీ లీకేజీ సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారు. వర్షం నీటిలో చెత్త కుళ్లిపోయి వస్తున్న దుర్వాసనతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

స్వచ్ఛ ఆటోల నిర్లక్ష్యం వల్లే..

ఎక్కడ పడితే అక్కడ చెత్త కుప్పలు పేరుకుపోవడానికి ప్రధాన కారణం స్వచ్ఛ ఆటోల నిర్వాహకులతో పాటు జలమండలి అధికారుల నిర్లక్ష్యమే కారణం. స్వచ్ఛ ఆటోల నిర్వాహకులు బస్తీల్లోని ప్రతి ఇంటికీ వెళ్లి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలి. ఇందుకు ఒక ఇంటి నుంచి రూ.100 లు వరకు తీసుకోవచ్చని అధికారులు చెప్తున్నారు. కానీ రూ.150 లకు పైగా వసూలు చేయడంతో చెత్తను వేసేందుకు ప్రజలు ఆసక్తి చూ పడం లేదు. ఉదయం ఒక సమయంలో చెత్త సేకరణకు వస్తే ఉద్యోగాలు, వ్యాపారాలు చేసుకొనే వారికి ఎంతో వెసులుబాటుగా ఉంటుందని, ఆ సమయంలో చెత్తను వేయడానికి వీలవుతుందని పలువురు అంటున్నారు. కానీ సమయ పాలన పాటించుకుండా ఇష్టానుసారంగా వస్తుండటంతో చెత్తను ఆటోవారికి ఇవ్వలేక రోడ్లపైనే వేయాల్సి వస్తోందని పలువురు చెప్తున్నారు, డ్రైనేజీ లీకేజీల వల్ల రోడ్ల పక్కన నీరు నిలిచి ఆకు పచ్చగా మారుతోంది. అధికారులెవరూ నివారణ చర్యలు చేపట్టడంలేదు. చెత్త సేకరణలో స్వచ్ఛ ఆటోల నిర్వాహకులు, చెత్తను వేసే ప్రజలకు అవగాహన కల్పించాల్సిన జీహెచ్ఎంసీ అధికారులు పట్టించుకోక పోవడమే చెత్త సమస్యకు ప్రధాన కారణంగా చెప్పుకోచవ్చు.

ఎక్కడెక్కడంటే..

● కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయం మూల మలుపు నుంచి కుత్బుల్లాపూర్ గ్రామం వైపు వెళ్లే మహేంద్రనగర్‌లో రోడ్డు పక్కన చెత్తను డంపింగ్ చేస్తున్నారు.

● గణేష్‌నగర్ నుంచి ద్వారకానగర్ వెళ్లే నాలా బ్రిడ్జిపై కొందరు ఇష్టానుసారంగా చెత్తను వేస్తుండగా, దానిని సిబ్బంది తొలగించడం లేదు.

● పద్మానగర్ రింగు రోడ్డు నుంచి బ్యాంక్ కాలనీ మీదుగా సుచిత్ర వెళ్లే రోడ్డులోనూ ఇదే పరిస్థితి. ● అంబేద్కర్‌నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సమీపంలోనూ ఇదే పరిస్థితి.

యువకుడి అదృశ్యం



అరుణ్‌పాల్

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): ఇంటి నుంచి బయటకు వెళ్లిన యువకుడు తిరిగి రాలేదు. పేట్‌బషీరాబాద్ ఎస్ఐ మహేశ్వర్‌రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం...పేట్‌బషీరాబాద్‌లోని బాసర రెసిడెన్సీలో నివాసం ఉంటున్న ఎరిచర్ల అరుణ్‌పాల్ (29) ఈనెల 23న ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు శుక్రవారం పేట్‌బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు పోలీసు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బ్యాంక్ కాలనీలో కార్పెంటర్..



నాగరాజు

బ్యాంక్ కాలనీలో పని చేయడానికి వచ్చిన ఓ కార్పెంటర్ కనిపించకుండా పోయాడు. పేట్‌బషీరాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జవహర్‌నగర్ లో నివాసముంటున్న సంగంశెట్టి నాగరాజు (42) గత నెల 18న బ్యాంక్ కాలనీలో కార్పెంటర్ పని చేయడానికి ఆటోతో వచ్చాడు. ఆటోను ఇక్కడే వదిలేసి ఇంటికి వెళ్తున్నానని చెప్పి బయలుదేరిన అతను ఇంటికి చేరుకోలేదు. అప్పటి నుంచి అతని ఆచూకీ లేకుండాపోవడంతో కుటుంబసభ్యులు శుక్రవారం పేట్‌బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మరమ్మతులు చేపట్టాలి



కుంగిన మ్యాన్‌హోల్

కుత్బుల్లాపూర్, అక్టోబరు 24 (ఆంధ్రజోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ పద్మానగర్ ఫేజ్-2 తెలంగాణ తల్లి విగ్రహం సమీపంలో డ్రైనేజీ మ్యాన్‌హోల్ కుంగిపోయింది. వాహనదారులు, పాదచారులు అందులో పడిపోకుండా ఉండేందుకు స్థానికులు ఓ కట్టెను హెచ్చరికగా అక్కడ పెట్టారు. సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.



కబ్జా అవుతున్న స్థలం ఇదే

ప్రభుత్వ స్థలాన్ని కాపాడతారా? లేక కబ్జారాయుళ్లకే వదిలేస్తారా?

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) :ప్రభుత్వ స్థలాన్ని దర్జాగా ఆక్రమించి నిర్మాణం చేపడుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. జీడిమెట్ల డివిజన్‌లోని అంగడిపేట కల్లు కాంపౌండ్ పక్కనే ఉన్న దాదాపు 80 గజాల స్థలాన్ని ఆక్రమించి, నిర్మాణం చేపడుతున్నారని, ఈ ప్రాంతంలో గజం స్థలం దాదాపు రూ. లక్షా 50 వేలు పలుకుతోందని స్థానికులు అంటున్నారు. ఎంతో విలువైన ఈ స్థలాన్ని ఓ వ్యక్తి ఆక్రమించి, నిర్మాణం బేస్‌మెంట్ వేసినా అధికారులు అటు వైపు కన్నెత్తి చూడక పోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఓ పక్క ప్రభుత్వం కుంటలు, చెరువులు, ప్రభుత్వ స్థలాలను కాపాడేందుకు హైడ్రాను ఏర్పాటు చేసింది. ఇటీవల గ్రేటర్ పరిధిలో హైడ్రా అధికారులు ప్రభుత్వ స్థలాల్లో నిర్మిస్తున్న నిర్మాణాలను కూల్చి వేస్తున్నా కబ్జారాయుళ్లు ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి నిర్మాణం చేపట్టడం గమనార్హం. ఈ స్థలాన్ని కుత్బుల్లాపూర్ మండల రెవెన్యూ అధికారులు కాపాడతారా? లేక కబ్జారాయుళ్లకే వదిలేస్తారా? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.



జాబ్ మేళాకు హాజరైన వారితో వర్సిటీ వీసీ ప్రొ. ఘంటా చక్రపాణి

విద్యార్థులకు ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యం

● అంబేడ్కర్ వర్సిటీ వీసీ ప్రొ.ఘంటా చక్రపాణి

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): డా. బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో చదివే ప్రతి విద్యార్థికి ఉద్యోగ అవకాశం కల్పించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని వైస్ ఛాన్సలర్ ప్రొ.ఘంటా చక్రపాణి పేర్కొన్నారు. ఇన్ఫింక్స్ హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో శుక్రవారం విశ్వవిద్యాలయ క్యాంపస్‌లో జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో మరిన్ని కంపెనీల సహకారంతో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి నెలా ఒక జాబ్ మేళా నిర్వహించేలా చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. ఈ జాబ్ మేళా ప్రత్యేకంగా 2024, 2025 బ్యాచ్‌లలో ఉత్తీర్ణులైన విద్యార్థుల కోసం నిర్వహించామని విశ్వవిద్యాలయ ప్లేస్మెంట్ ఆఫీసర్ డా.వేణుగోపాల్ రెడ్డి వివరించారు.

ఎంపికైన అభ్యర్థులకు సంస్థ అధికారులు ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ ప్రొ.పుష్పా చక్రపాణి, ఈఎంఆర్ అండ్ ఆర్సీ డైరెక్టర్ ప్రొ.రవీంద్రనాథ్ సోలమన్, ఇన్ఫింక్స్ హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్ అధికారులు మనోహర్ రామగట్ల, సాయికృష్ణ, నవదీప్ సాయి ఉద్యోగ మేళాలో ఇంటర్వ్యూ బోర్డు సభ్యులుగా వ్యవహరించారు.